రాగం: బౌళి

తాళం: తిశ్ర ఆది

తందనానా ఆహి తందనానా పురే

తందనానా భళా తందనానా

బ్రహ్మ మొక్కటే పరబ్రహ్మ మొక్కటే పర

బ్రహ్మ మొక్కటే పరబ్రహ్మ మొక్కటే

1. కందువగు హీనాధికము లిందు లేవు

అందరికి శ్రీహరే అంతరాత్మా

ఇందులో జంతుకుల మింతా నొకటే

అందరికి శ్రీహరే అంతరాత్మా

2. నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే

అండనే బంటునిద్ర అదియు నొకటే

మెండైన బ్రాహ్మణుడు మెట్టుభూమి యొకటే

చండాలుడుండేటి సరిభూమి యొకటే

3. కడగి యేనుగుమీద గాయు యెండొకటే

పుడమి శునకముమీద బొలయు నెండొకటే

కడుబుణ్యులను పాపకర్ములను సరిగావ

జడియు శ్రీవేంకటేశ్వరు నామమొకటే